178) సాళంగనాట

ప॥ పేరు నారాయణుడవు బెంబాడిచేతలు నీవి। నోరు మూసుకొన్న బోదు నున్న వినీసుద్దులు॥

చ॥ వేసులు మాకు జెప్పె విన భారతముగాగ। మోస నీపాలముచ్చిమి మొదలుగాను।
రాసికెక్క సుకుడు రవ్వగా బొగడజొచ్చె। ఆసల బరకాంతల నంటిననీసుద్దులు॥

చ॥ రంతున వాల్మీకి చెప్పె రామాయణముగాను। సంతగా దాటకాదుల జంపినదెల్లా।
అంతకముందె నారదుడవి దండెమీటి చెప్పె। యింతటా వేటాడి జీవహింసలు సేసినది॥

చ॥ వేడుక నజుడు చెప్పె వేదముగా నీవు దొల్లి। వోడక మీనై కొన్నాళ్ళుండితివంటా।
తోడనే సప్తర్షులు తొల్లియును జెప్పిరదె। యీడనే శ్రీవేంకటాద్రి నిరవైతి వనుచు॥